## రిజిస్ట్రేషన్ కొరకు అనుమతించిన పంటలు

| వరుస సంఖ్య | పంట పేరు | వరుస సంఖ్య | పంట పేరు |
|---|---|---|---|
| 1. | వరి | 30. | చెరకు |
| 2. | గోధుమ | 31. | మిరియాలు |
| 3. | మొక్కజొన్న | 32. | యాలకులు |
| 4. | జొన్న | 33. | పసుపు |
| 5. | సజ్జ | 34. | అల్లం |
| 6. | శనగ | 35. | టమాట |
| 7. | పెసర | 36. | వంగ |
| 8. | మినుము | 37. | బెండ |
| 9. | బఠాణి | 38. | కాలీఫ్లవర్ |
| 10. | చిక్కుడు | 39. | క్యాబేజి |
| 11. | లెంటిల్ | 40. | ఆలుగడ్డ |
| 12. | కంది | 41. | ఉల్లిగడ్డ |
| 13. | ఆవాలు | 42. | వెల్లుల్లి |
| 14. | రాయి | 43. | గులాబి |
| 15. | తోరియా | 44. | చామంతి |
| 16. | గోబీసరసాం | 45. | మామిడి |
| 17. | వేరుశనగ | 46. | గోధుమ (డురమ్) |
| 18. | సోయాచిక్కుడు | 47. | గోధుమ (డై కోకం) |
| 19. | ప్రొద్దుతిరుగుడు | 48. | ఇతర ట్రిటికమ్ రకాలు |
| 20. | కుసుమ | 49. | ఇసబ్‌గోల్ |
| 21. | ఆముదం | 50. | పూదీనా |
| 22. | నువ్వులు | 51. | డమస్క్ గులాబి |
| 23. | లిన్‌సీడ్ | 52. | పెరివింకిల్ |
| 24. | ప్రత్తి (ఆర్బొరియం) | 53. | బ్రహ్మి |
| 25. | ప్రత్తి (హెర్బెసియం) | 54. | కొబ్బరి |
| 26. | ప్రత్తి (హిర్సూటం) | 55. | ఆర్కిడ్స్ (వండా) |
| 27. | ప్రత్తి (బార్బడెన్స్) | 56. | ఆర్కిడ్స్ (డాన్‌డ్రొబియం) |
| 28. | జనప నారు (సొలిటొరియస్) | 57. | ఆర్కిడ్స్ (సింబిడియం) |
| 29. | జనప నారు (కాప్సులారిస్) | | |


వివరాలకు సంప్రదించవలసిన చిరునామా :

**పంట వంగడాల భద్రత మరియు రైతు హక్కుల సంస్థ**

ఎస్-2, ఎ బ్లాక్, ఎన్.ఎ.ఎస్.సి. కాంప్లెక్స్, దేవ్ ప్రకాష్ శాస్త్రీ మార్గ్, న్యూఢిల్లీ-110 012.

**Protection of Plant Varieties and Farmers' Rights Authority**

S-2, A Block, NASC Complex, Dev Prakash Shastri Marg, New Delhi-110 012.

Tel. 011 – 25843315, 25480777, 25843808 Fax: 011 – 25840478

Website: www.plantauthority.gov.in E-mail: ppvfra-agri@nic.in


# పంట వంగడాల భద్రత మరియు రైతు హక్కులు






ఎస్.యమ్. విద్యాశేఖర్

జి. శ్రీకృష్ణ

యమ్. ప్రభాకర్

కృషి విజ్ఞాన కేంద్రము - రంగారెడ్డి జిల్లా

కేంద్రీయ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ

హయత్ నగర్ పరిశోధన క్షేత్రము, హైదరాబాద్ - 501505

## పంట వంగడాల భద్రత మరియు రైతు హక్కులు

రైతుకు కావలసిన ముఖ్యమైన అవసరాల్లో విత్తనం ఒకటి. మేలైన విత్తనాలను రైతులు వాడుట వలన నాణ్యమైన పంటతో పాటు, అధిక దిగుబడులు సాధించవచ్చును. విత్తన నాణ్యత సరిగా లేకపోతే పంటకయ్యే ఖర్చు.మరియు రైతు శ్రమ వృధా అవుతుంది. పూర్వకాలంలో రైతులు పంట విత్తనాలను తామే సొంతంగా ఉత్పత్తి చేసుకొని, తోటి రైతులకు కూడా అందచేసేవారు. అలా పంట విత్తనాలను తయారు చేసే రైతులు మరియు శాస్త్రవేత్తలకు భద్రత కలిగించే విధంగా కేంద్ర ప్రభుత్వము 2001 సంవత్సరములో ఒక సమగ్ర చట్టము తీసుకువచ్చింది. ఈ చట్టము పేరు పంట వంగడాల భద్రత మరియు రైతు హక్కుల చట్టము (The Protection of Plant Varieties and Farmers' Rights, PPV & FR). ఈ చట్టాన్ని రాజ్యాంగ పరంగా 2001 వ సం॥లో ఆమోదం చేశారు. ఈ చట్టము అమలు చేసే భాగంలో కేంద్ర ప్రభుత్వము వ్యవసాయ శాఖ క్రింద 11.11.2005న పంట వంగడాల భద్రత మరియు రైతు హక్కుల సంస్థ (Protection of Plant Varieties and Farmers' Rights Authority) ఏర్పాటు చేశారు. ఛైర్‌పర్సన్ మరియు 15 మంది సభ్యులతో ఢిల్లీలో స్థాపించబడిన ఈ సంస్థ యొక్క ముఖ్య ఉద్దేశ్యాలు :

1. నూతన వంగడాలు తయారుచేసే శాస్త్రవేత్తలు మరియు రైతుల హక్కులకు సమగ్రమైన భద్రత విధానం రూపొందించటం.
2. జర్మ్‌ప్లాసమ్ పరిరక్షణ మరియు సంరక్షణలో సహాయ పడిన రైతుల హక్కులకు భద్రత కలిగించి క్రొత్త వంగడాల తయారిలో వినియోగించటం.
3. మనదేశ వ్యవసాయ ఉత్పాదకత పెంచడానికి, శాస్త్రవేత్తల హక్కులు పరిరక్షించి, క్రొత్తవండాల పరిశోధనలతో ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థల పెట్టుబడులు పెంచడానికి తగు చర్యలు తీసుకోవడం.
4. దేశంలోని విత్తన అభివృద్ధి సంస్థల పెరుగుదల కొరకు అధిక నాణ్యత గల విత్తనాలు మరియు మొక్కల తయారికి అనువైన చర్యలు తీసుకోవడం.

## ఈ సంస్థ యొక్క కార్యాచరణ

- క్రొత్త వంగడాల నమోదు ప్రక్రియ (రిజిస్ట్రేషన్)
- క్రొత్త వంగడాలకు డస్ పరీక్ష నిర్వహించడం
- వివిధ పంట వంగడాల గుణాలను వర్గీకరించి నమోదు చేయుట, క్రోడీకరించుట
- రైతుల వంగడాలను క్రోడీకరించి నమోదుచేయుట
- పంట వంగడాలను సంరక్షించు రైతులను గుర్తించి తగిన విధంగా ప్రోత్సహించుట
- దేశంలోని నమోదు కాబడిన వివిధ పంటల వంగడాల రిజిష్టర్ తయారు చేయుట
- నేషనల్ జీన్ బ్యాంకు స్థాపించుట

## రైతు హక్కులు

- రైతు పంటల వంగడాలని భద్రపరచుట, తన సొంతానికి ఉపయోగించుట, ఇతర రైతులకి ఇచ్చు అధికారం, అమ్ముకునే హక్కు కలిగించుట [సెక్షన్ 39(1) (iv)]
- క్రొత్త వంగడాలు కనిపెట్టె విధానంలో రైతులు తమ దగ్గరవున్న జర్మ్‌ప్లాసమ్‌ను శాస్త్రవేత్తలకు అందచేసినచో లేదా సహకరించినచో వారికి ఈ చట్టం క్రింద వాణిజ్యపరమైన లాభాలు అందించే హక్కు [సెక్షన్ 26]
- క్రొత్త వంగడాలు సరిగ్గా మొలకెత్తని లేదా సరైన యాజమాన్య పద్ధతులు పాటించినా పంట దిగుబడి సరిగ్గా రాని విషయంలో రైతులకు నష్టపరిహారం చెల్లించే హక్కు [సెక్షన్ 39(2)]
- రిజిష్టర్ చేయబడిన వంగడాలను రైతులు సరైన ధరతో కొనుగోలు చేయుటకు హక్కు [సెక్షన్ 47]
- జర్మ్‌ప్లాసమ్ సంరక్షన చేపట్టిన రైతులకు గుర్తింపు కలిగించి సత్కారం చేసే హక్కు [సెక్షన్ 39(i)(iii) & సెక్షన్ 45(2)(C)]
- రైతు కనుగొన్న క్రొత్త వంగడానికి రిజిస్ట్రేషన్ చేసి భద్రత కలిగించుట [39(1)(iii)]
- రైతుల ద్వారా రూపొందించ బడ్డ క్రొత్త వంగడాలను ఇతర సంస్థలు వాణిజ్యపరంగా అమ్ముకొనుటకు రైతుల నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరి [సెక్షన్ 28 (6)]
- రైతు తమ ద్వారా రూపొందించబడ్డ క్రొత్త వంగడాలను నమోదు చేయుటకు, పరిక్షలకు ఎటువంటి నగదు జమచేయ వలసిన అవసరం లేదు [సెక్షన్ 44]
- రైతులు వారు వాడుకొంటున్న పంటల విత్తనాల విషయంలో న్యాయస్థానంలో ఏదైన సమస్యలు ఎదుర్కొన్నచో ఈ చట్టం క్రింద భద్రత ఇవ్వబడుతుంది [సెక్షన్ 42]

## రిజిస్ట్రేషన్ నమోదు కార్యక్రమం

ఈ చట్టం క్రింద నమోదు చేసుకొను క్రొత్త వంగడాలు తప్పనిసరిగా డస్ పరిక్షలో ప్రతిపాదించిన అంశాలలో ఉత్తీర్ణత సాధించాలి. తరువాత కేంద్ర ప్రభుత్వము వీటిని గెజెట్‌లో ప్రకటిస్తుంది. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వము 57 రకాల పంటలలో నమోదు కార్యక్రమము మొదలు పెట్టింది. ఈ పంటల వివరాలు ఈ కరదీపికలో పొందు పరచబడినవి. నమోదు చేయబడిన వంగడాలకు సంస్థ యొక్క రిజిస్ట్రార్ ద్వారా సర్టిఫికేట్ ఇవ్వబడుతుంది.

ఇంతవరకు 443 సర్టిఫికేట్స్ ఇవ్వబడినవి. అందులో రైతుల తయారుచేసిన 5 వంగడాలు రైతుల వంగడాలుగా గుర్తించబడినవి. వీటికి ఆరు ఎళ్ళ పాటు కాలపరిమితి ఉంటుంది, తరువాత మళ్ళీ కాలపరిమితి పెంచుకొనవలసిన అవసరం ఉంటుంది. ఇంతవరకు ఈ సంస్థకు 3956 దరఖాస్తులు అందబడినవి.

## పంట వంగడాల భద్రత అత్యున్నత ట్రిబ్యునల్

ఈ చట్టం క్రింద కేంద్ర ప్రభుత్వము పంట వంగడాల భద్రత అత్యున్నత ట్రిబ్యునల్ ఏర్పాటు చేసింది. క్రొత్త వంగడాల రిజిస్ట్రేషన్, ఆ తరువాత చట్టపరమైన సమస్యలు ఏమైన ఉత్పన్నమైతే ఈ ట్రిబ్యునల్‌లో అపీల్ చేసుకొని పరిష్కరించుకొనవచ్చు. ఈ ట్రిబ్యునల్ ఒక సంవత్సరంలోపు సమస్యని పరిష్కరిస్తుంది. ఈ తీర్పును హైకోర్టులో ఎదుర్కొనవచ్చు.